# సన్నబియ్యం పంపిణీ ఘనత సిఎం రేవంత్‌రెడ్డిదే

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**నిరుపేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అందజేత**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది**
**జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల ద్వారా**
**సన్న బియ్యం పంపిణీ: కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**సంగారెడ్డి 28వ వార్డులో సన్న బియ్యం పంపిణీని**
**ప్రారంభించిన టిజిఐఐసి చైర్మన్, జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి, ఏప్రిల్ 2 ( సిరి న్యూస్)**

రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ ధనవంతులు తినే నాణ్యమైన సన్న రకం బియ్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని టిజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రేషన్ దుకాణాలలో గత ప్రభుత్వంలో నాసిరకం బియ్యం సరఫరా కావడంతో ప్రజలు ఎవరు ఆ బియ్యం తినకపోవడంతో రీసైక్లింగ్ జరగడం లేదా దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం జరుగుతుందన్న విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులకు సన్న రకం ధాన్యానికి రాష్ట్రంలో రైతుల వద్ద క్వింటాల్‌కు రూ 500 రూపాయలు బోనస్ గా అధికంగా చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం దాన్యం ను మరాడించి సన్న రకం ఎఫ్ ఆర్ కె బియ్యాన్ని రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న నిరుపేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీనిముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించారన్నారు. రేషన్ దుకాణంలో సన్న రకం బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలకు పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం అందుతాయి అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని 846 రేషన్ దుకాణాల ద్వారా 3 లక్షల 78 వేల రేషన్ కార్డులకు చెందిన 12 లక్షల పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తే సన్నబియ్యం లో పౌష్టికాలతో కూడిన (ఎఫ్ ఆర్ కె) బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు .సన్న బియ్యం రేషన్ దుకాణాల్లో సరఫరా చేయడం వల్ల సన్నరకం పండించే రైతులకు మద్దతు ధరకు రూ 500 రూపాయలు అదనంగా అందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సన్నరకం బియ్యం అందుతుందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోపాజి అనంత కిషన్, కూన సంతోష్, ప్రదీప్, డీలర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్నగౌడ్‌కు ఘన నివాళులు

**సంగారెడ్డి, ఏప్రిల్ 2 ( సిరి న్యూస్ )**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోనితన నివాసంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల లు ఘనం గా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్ గౌడ్, డాకూర్ వెంకటేష్, సామాజికవేత్త కృష్ణ గౌడ్, క విశ్వం గౌడ్, పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్నిస్తుంది కేంద్ర ప్రభుత్వం

**గుమ్మడిదల రూరల్, సిరి న్యూస్**




ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెబుతుంది కానీ సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అని బిజెపి పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతల యాదగిరి ముదిరాజ్ అన్నారు కేంద్ర ప్రభుత్వం నుండి కిలో సన్న బియ్యం కి 40 రూ చెల్లిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం ఒక కిలో బియ్యంకు మాత్రమే ఖర్చు చెల్లిస్తుందన్నారు. రేషన్ కార్డు పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు.

## పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఆదర్శ్ రెడ్డి

### –నియమించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

**రామచంద్రపురం, ఏప్రిల్ 2 సిరి న్యూస్ః**



పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నియమించారు. బుధవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదకక్షజిల్లా బిఆర్ఎస్ నేతలతో మాజీ ముఖ్య మంత్రి కెసిఅర్,మాజీ మంత్రిహరీష్ రావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమావేశం అయ్యారు.ఏప్రిల్ 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ ఏర్పాటు చేసే భారీ బహిరంగసభపై దిశానిర్దేశం చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి, ఏప్రిల్ 2 ( సిరి న్యూస్ )**



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలలో గౌడ సంఘం నాయకులతో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు ఆంజనేయులు, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, రఘు గౌడ్, కోన సంతోష్, మహేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి సదాశివపేట కంది కొండాపూర్ మండలాలకు సంబంధించిన, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

## పార్టీలప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

**నారాయణఖేడ్ ఏప్రిల్ 2 (సిరి న్యూస్)**



నారాయణఖేడ్ పట్టణంలోని ఆర్డి ఓ కార్యాలయంలో ఆర్డీవో అశోక్ చక్రవర్తి, అధ్యక్షతన అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా పై ప్రతినిధులకు అవగాహన కల్పించారు. అన్ని పార్టీల నాయకులకు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.